సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ప్రారంభం

గోషామహల్‌లో 58,536 దరఖాస్తులు

అబిడ్స్, డిసెంబర్ 2 : జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ జడ్సీ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సర్కిల్-14 డీసీ ఎస్. విద్యాధర్ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దరఖాస్తు ఫారాల డాటా ఎంట్రీకి ఏర్పాట్లు పూర్తి చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని కళాశాలలో ప్రత్యేకంగా ల్యాప్‌టాప్‌లను ఏర్పాటు చేసి ఆపరేటర్‌లు దరఖాస్తు ఫారాలను ఎంట్రీ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టారు.

14-సర్కిల్‌లో 69 వేల కుటుంబాలు ఉండగా 542 మంది ఎన్యుమరేటర్‌ల ద్వారా సర్వే నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు సర్వేను చేపట్టారు. డీసీ విద్యాధర్ పర్యవేక్షణలో నోడల్ అధికారిగా శైలజ వ్యవహరించగా గత నెల తొమ్మిది నుంచి మూడు రోజుల పాటు ఎన్యుమరేటర్‌లు ఇంటింటికీ తిరిగి స్టిక్కరింగ్ వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్యుమరేటర్‌లు ఇంటింటికీ తిరిగి 56 ప్రధాన ప్రశ్నలతో పాటు అనుబంధ ప్రశ్నలు కలిపి మొత్తం 75 ప్రశ్నలకు ప్రజలు సమాధానాలను ఫారాలలో నింపగా వాటన్నింటినీ కంప్యూటర్‌లో ఎంట్రీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

డాటా ఎంట్రీకి 180 మంది..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దరఖాస్తుల డాటా ఎంట్రీకి 180 మంది ఆపరేటర్లను ఏర్పాటు చేశారు. సోమవారం ఎంట్రీని ప్రారంభించగా రెండు వారాలలోపు ఇప్పటి వరకు అందిన 58,536 దరఖాస్తుల డాటా ఎంట్రీని పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. డీసీ విద్యాధర్ మాట్లాడుతూ రెండు వారాలలోపు డాటా ఎంట్రీని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో డాటా ఎంట్రీ ఏర్పాట్లను పరిశీలించిన డీసీ విద్యాధర్

సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఐఎం శాసనసభా పక్ష నేత, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. సోమవారం నాంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు అక్బరుద్దీన్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

- మెహిదీపట్నం

ప్రాపర్టీ ట్యాక్స్ సర్వేకు సహకరించాలి

ఆస్తిపన్నుకు సంబంధించి డ్రోన్ జీఎస్ఐ సర్వేకు సహకరించాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌ను సర్కిల్-13 డీసీ శశిరేఖ కోరారు. సోమవారం డీసీ, డీపీఓ లలితాకుమారి టోలిచౌకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నిర్వహించే దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమానికి రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు.

- మెహిదీపట్నం

ఉచిత వైద్యశిబిరం

కాచిగూడ : శ్యామ్‌మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో కాచిగూడ శ్రీ శ్యామ్ బాబా మందిర్ ప్రాంగణంలో శ్రద్ధ కేడియా ఫిజియోథెరఫీ ఆధ్వర్యంలో కీళ్ల నొప్పులు, పక్షవాతానికి ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డా.కొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. 34 ఏండ్లుగా కీళ్లు, మోకళ్ల నొప్పులు, నరాలు, నడుము, మెడ, లావు, పొట్ట తగ్గడానికి శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 వరకు నిర్వహించనున్నట్లు , వివరాలకు 99492 38492లో సంప్రదించాలని ఆయన కోరారు.

బాగ్‌అంబర్‌పేటకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి సోమవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ నాయకులు మిర్యాల శ్రీనివాస్, ఎన్.వెంకటరమణరాజు, సంజీవ్‌చౌదరి తదితరులు ఉన్నారు.

- అంబర్‌పేట

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 2 : ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పిలుపునిచ్చారు. సోమవారం గోల్నాకలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొత్తం 18 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ నుంచి మంజూరైన రూ.5.65 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవాఖానల్లో చికిత్స పొందుతున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తున్నామని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మణిశాస్త్రి, చంద్రతేజకు ఘంటసాల పురస్కారం

మణిశాస్త్రి, చంద్రతేజలను ఘంటసాల ప్రతిభా పురస్కారంతో సత్కరిస్తున్న జస్టిస్ శేషశయనరెడ్డి, డాక్టర్ కేవీ రమణాచారి

రవీంద్రభారతి, డిసెంబర్ 2 : సాంస్కృతిక బంధు సారిపల్లి కొండల్‌రావు సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో ఘంటసాల 102 జయంతి వేడుకలను పురస్కరించుకొని గాయని గాయకులు మణిశాస్త్రి(అమెరికా)చంద్రతేజలకు ఘంటసాల ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించారు. విశ్రాంత ఐఏఎస్ కేవీ రమణాచారి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. శేషశయనరెడ్డి, సాహితీవేత్త ఓలేటి పార్వతీశం, కేవీ కృష్ణకుమారి విచ్చేసి మణిశాస్త్రి, చంద్రతేజలకు ఘంటసాల ప్రతిభా పురస్కారాన్ని బహూకరించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువకళావాహని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, ఎమ్.ఎ. హమీద్, ఎస్.వి. రామారావు పాల్గొన్నారు.

ఉస్మానియా దవాఖాన నిర్ణయాన్ని ఉపసంహరించాలి

అబిడ్స్, డిసెంబర్ 2 : జనావాసాల మధ్య గోషామహల్ పోలీస్ స్టేడియం స్థలంలో ఉస్మానియా దవాఖాన నిర్మాణ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఆందోళన చేపడ్తామని బీఆర్ఎస్ నాయకులు బెజిని శ్రీనివాస్, ఎ. వినోద్‌యాదవ్, కోటి శైలేశ్ కురుమ పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా గోషామహల్‌లో స్థానికులతో సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఇప్పటికే ఇరుకు రహదారులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు దవాఖాన నిర్మించడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇక్కడ హాస్పిటల్‌ను నిర్మిస్తే వాతావరణం కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదముందన్నారు. మార్చురీని ఏర్పాటు చేస్తే దుర్గంధం వ్యాపిస్తుందని దీనిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దత్తు, నేహాల్, పవన్, విష్ణు, లత, ఉమ, సతీశ్, బలరాం, కరణ్‌లాల్, నాగేశ్, టి. సంజయ్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా దవాఖాన నిర్మాణానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు బెజిని శ్రీనివాస్, వినోద్‌యాదవ్

స్వర్ణోత్సవ సంగీత విభావరి

మణిశాస్త్రి బృందాన్ని సన్మానించిన నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 2 : ప్రముఖ గాయని వాణీజయరాం తొలి తెలుగు పాట పాడి 50 ఏండ్లు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ, నాద వినోద సంగీత అకాడమీ(అమెరికా)ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సంగీత విభావరిని నిర్వహించారు. వాణీజయరాం పాడిన తెలుగు పాటలను అమెరికాలో స్థిరపడిన మణిశాస్త్రి తన తోటి గాయకులు పవన్‌ఉమాపతి, శ్రీకాంత్, హర్ష, సంపత్‌తో కలిసి ఆలపించారు. దొరుకునా ఇటువంటి సేవ, అందెల రవళిది.. పదములదా వంటి యుగళ గీతాలతో రంజింపజేశారు. అనంతరం ప్రవచకుడు వెంకట్ గరికపాటి మాట్లాడుతూ.. అలనాటి మీరాబాయి వలే వాణీజయరాం భక్తిగీతాలు ఆలపించి సమాజానికి అందించారన్నారు. ప్రముఖ గాయకుడు కె.రామాచారి, శ్రీరామ సంస్థ నిర్వాహకుడు చంద్రశేఖర్, తులసీరాం, గొర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వర్గీకరణతో మాదిగ ఉపకులాలకు న్యాయం

అభివాదం చేస్తున్న ప్రొఫెసర్ కే.నర్సింగ్‌రావు, కృపాకర్ మాదిగ

రవీంద్రభారతి, డిసెంబర్ 2 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ బద్ధమైనదని అరుంధతీయ బంధు సేవా మండలి అధ్యక్షుడు ప్రొ.కే నర్సింగ్‌రావు అన్నారు. తీర్పు సామాజిక , రాజకీయ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ ముత్తయ్య, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కృపాకర్ మాదిగ, రాయికంటి రాందాస్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. అన్ని రంగాలలో 75 సంవత్సరాలుగా వెనుకబడ్డ మాదిగ ఉపకులాలకు వర్గీకరణతో న్యాయం జరుగుతుందని తెలిపారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సగానికిపైగా మాల సంఘాల నేతలు వర్గీకరణకు సహకరిస్తున్నారని పేర్కొన్నారు. వర్గీకరణపై గ్లోబల్స్ ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సింగిరెడ్డి పరమేశ్వర్, తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.

తిరుచానూరులో..

ఆగాపురా కళాకారుల ప్రదర్శన

నాంపల్లి నియోజకవర్గం ఆగాపురాకు చెందిన విఘ్నేశ్వర ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు సుక్క గణేశ్ నేతృత్వంలో రెండు కళాబృందాల కళాకారులు తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. తెలంగాణ సంస్కృతిలో భాగమైన గోండు, కొమ్ము, కోయ నృత్యాలు అక్కడి ప్రజలను ఆకట్టుకున్నాయి. 30 మంది కళాకారులు ఈ ప్రదర్శనలలో పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు

పరిశీలిస్తున్న ట్రాఫిక్ ఈస్ట్‌జోన్ ఏసీపీ సంపత్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు

అంబర్‌పేట : ఛే నంబర్ ఫ్లై ఓవర్ నిర్మాణం నత్తనడకతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. శ్రీరమణ చౌరస్తా నుంచి ఛే నంబర్ వరకు రహదారి బంద్ కావడంతో సమస్య తలెత్తుతున్నది. ఇక్కడ లైట్ వెహికిల్స్‌ను అనుమతిస్తే కొంత సమస్య తీరుతుంది. సోమవారం ఈస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, అంబర్‌పేట ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు, టెక్నికల్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది శ్రీరమణ చౌరస్తా నుంచి ఛే నంబర్ వరకు లైట్ వెహికిల్స్ అనుమతి సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఛే నంబర్‌లో సిగ్నల్స్ ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు అనుమతిస్తే ఎలా ఉంటుందనే విషయాన్ని చర్చించారు. శ్రీరమణ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి రోజూ ఇద్దరు కానిస్టేబుళ్లను విధుల్లో పెడితే బాగుంటుందని నిర్ణయించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లకు అనుమతి ఇవ్వాలని, బస్సులు, భారీ వాహనాలకు అనుమతి ఇవ్వొదని చర్చించారు. ఛే నంబర్ నుంచి గోల్నాక వరకు వాహనాలను అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని, శివం వైపు, జిందాతిలస్మాత్ వైపు వాహనాలను అనుమతించాలని అనుకున్నారు. సిబ్బంది ఛే నంబర్‌లో సిగ్నలింగ్ వ్యవస్థను పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, శ్రీరాములుముదిరాజ్, అనంత్, సీపీఎం నాయకుడు ఎం.మహేందర్ వారితో ఉన్నారు.

ఏఎన్ఎం పోస్టుల సంఖ్యను పెంచాలి

ఏఎన్ఎంల ధర్నాలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ

సుల్తాన్‌బజార్ : ఏఎన్ఎం పరీక్షకు సంబంధించి 1931 పోస్టులను పెంచడంతో పాటు వయస్సు రీత్యా పరీక్షలకు అర్హత లేని వారికి వంద శాతం గ్రాఫ్ శాలరీతో పాటు పది లక్షల రూపాయల లైఫ్ టైం గ్రాట్యూటీ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోఠిలోని నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన రెండవ ఏఎన్ఎంల ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. 18 ఏండ్లుగా ఎన్‌హెచ్ఎంలో తక్కువ వేతనంతో పనిచేస్తున్న వీరి సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుందని, కాంట్రాక్టు పద్ధతిలో పని చేసి చివరికి రిటైర్మెంట్ సమయంలో ఆ నెల జీతం తీసుకొని వెళ్లాల్సిన స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.4వేల జీతం నుంచి పని చేస్తూ వచ్చారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తోట రామాంజనేయులు, సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు తన్వీర్ సుల్తాన, కె. పద్మ, సరోజ, సహాయ కార్యదర్శులు లత, గోపమ్మ, సంధ్య, హారతి, గుణవతి, తులసి, రాష్ట్ర సమితి సభ్యులు సునీత, స్వాతి, గిరిజా రెడ్డి, మహేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



విద్యా దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ డీఈఓ విజయలక్ష్మి, విద్యార్థులు

కాచిగూడ, డిసెంబర్ 2: విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడుతాయని హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ డీఈఓ విజయలక్ష్మి అన్నారు. ఆజంపుర పాఠశాలలో తెలంగాణ విద్యా దినోత్సవంలో భాగంగా సోమవారం సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకట్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

డబ్బు చెల్లించిన అనంతరమే సర్వే చేయాలి

సుల్తాన్‌బజార్ : ఆశలకు లెప్రసీ, పల్స్ పోలియో డబ్బులను చెల్లించిన అనంతరమే నూతన సర్వే చేయించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోఠిలోని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఆమె మాట్లాడుతూ.. ఈ నెల రెండు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా లెప్రసీ సర్వే చేయాలని జిల్లా అధికారులు తెలియజేయడంతో పాటు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. 2023లో సగం జిల్లాలు, 2024లో రాష్ట్ర వ్యాప్తంగా ఆశలు చేసిన సర్వే డబ్బులు, 2024లో చేసిన పల్స్ పోలియో డబ్బులు నేటికి చెల్లించలేదన్నారు. కమిషనర్ కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులను కలిస్తే లెప్రసీ రెండేండ్ల డబ్బులు రిలీజ్ చేశామన్నారు. అధికారులు బడ్జెట్ వివరాలతో కూడిన ప్రొసీడింగ్ ఆర్డర్స్‌ను అందజేశారన్నారు. కాపీలను అన్ని జిల్లాల్లోని డీఎంహెచ్‌వోలను కలిసి అందజేసి సర్వే డబ్బులు చెల్లించాలని కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందిస్తూ పై నుంచి డబ్బులు రాలేదని, ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చినంత మాత్రాన డబ్బులు ఇచ్చినట్టు కాదని అంటున్నారని వాపోయారు. రాష్ట్రస్థాయి అధి కారులు, జిల్లా అధికారులు చెబుతున్న అంశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశలే గందరగోళానికి గురవుతున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.యాదమ్మ, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్, రాష్ట్ర నాయకురాలు మీనా, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుమార స్వామి, హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి అనిత, హైదరాబా ద్ సెంట్రల్ జాయింట్ సెక్రటరీ డి. భాగ్యలక్ష్మి, ఆశలు పాల్గొన్నారు.

కోఠిలోని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి

ప్రేమ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

అంబర్‌పేట డివిజన్ అజాద్‌నగర్ అండ్ ప్రేమ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం ప్రేమ్‌నగర్‌లో ఎన్నుకున్నారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కారంగుల లింగారావు, ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది రఘు, కార్యదర్శులుగా బి.రత్నాకర్, బి.వెంకటేశ్, ఉపాధ్యక్షుడుగా కమతం శ్రీనివాస్‌రావు, జాఫర్, తిరుపతి గుప్తా, మనోజ్ యాదవ్, సంయుక్త కార్యదర్శులుగా సురేశ్ చారి, రహీం, కార్యనిర్వహణ కార్యదర్శిగా శ్రీకాం త్, సంసోన్, శివకుమార్ యాదవ్, శ్రీనివాస్, సూరి నియమితులయ్యారు.

- గోల్నాక

చలో ఢిల్లీ.. పోస్టర్ ఆవిష్కరణ

రవీంద్రభారతి : దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టాలని ఇతర సామాజిక న్యాయ సమస్యలను పరిష్కరించాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ విశ్రాంత ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీల సమర శంఖారావం వాల్‌పోస్టర్‌ను పలు బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ నెల 11న ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషనల్ క్లబ్‌లో ఓబీసీ జాతీయ సదస్సు, 12న జంతర్‌మంతర్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ నాయకులు చామకూర రాజు, కె.వి. గౌడ్, శ్రీకాంత్, బత్తుల సిద్దేశ్వర్, ఒంటెద్దు నరేందర్ వంశరాజు, సంగెం సూర్యరావు పాల్గొన్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE CHEVELLA, R.R.DISTRICT AT: CHEVELLA
O.S.No. 58 of 2024

Between:
Maganti Vajranath ... Plaintiff.
Vs.
Chaluvadi Devender and others ... Defendants

To,
1. (D-2) - Mallarapu Srinivas Rao, S/o Sri M. Chainnasubbaiah, aged about 49 years, Occ: Employee, R/o 3-4-421/61, Lingampally, Narayanaguda, Hyderabad,
2. (D-3) - Tadikonda Subramanyam, S/o late T. Uma Maheswar Rao, aged about 57 years, Occ: Employee, R/o 6-8, Bhavani Nagar, Road No.7, Dilsukhnagar, Hyderabad.
3. (D-4) - Tadikonda Radha Krishna Murthy, S/o Sri T.Sambasiva Rao, aged about 55 years, Occ: Business, R/o. 24-131, Venkatapuram Colony, Lothukunta, Secunderabad.
4. (D-5) - Navula Ranga Krishna, S/o Sri N. Krishna Murthy Rao, aged about 41 years, Occ: Business, R/o 7-16-21/42, Sri Sriram Nagar, Giddalur, Prakasham District, A.P.
5. (D-6) - Abdul Jeelani, S/o late Abdul Kareem, aged about 68 years, Occ: Centring Works, R/o. H.No.27-102, Farooq Nagar, Ranga Reddy District, T.S.
6. (D-7) - Mohd. Abdul Raheem, S/o. Mohd. Abdul Jeelani, aged about 42 years, Occ: Centring Works, R/o. H.No.19-5-31/4/A, Kishanbagh, Nandi Musalaiguda, Hyderabad.
7. (D-8) - Mohd. Abdul Kareem, S/o Abdul Jeelani, aged about 35 years, Occ: Centring work, R/o. H.No. 27-128, Farooq Nagar, Ranga Reddy District, T.S.
8. (D-9) - Mohd. Abdul hakeem, S/o Abdul Jeelani, aged about 28 years, Occ: Centring work, R/o. H.No. 27-128, Farooq Nagar, Ranga Reddy District, T.S.
Defendants No.6 to 9 all are Rep. by their AGPA Holders, i.e., Defendants No.1 to 5 herein.
i) Chaluvadi Devender, S/o Sri Chaluvadi Narayana, aged about 56 years, Occ: Business, R/o G 6 & 7, Prathiba Apartments, Sebastian Road, Secunderabad.
ii) Mallarapu Srinivas Rao, S/o Sri M. Chainnasubbaiah, aged about 49 years, Occ: Employee, R/o 3-4-421/61, Lingampally, Narayanaguda, Hyderabad,
iii) Tadikonda Subramanyam, S/o late T. Uma Maheswar Rao, aged about 57 years, Occ: Employee, R/o 6-8, Bhavani Nagar, Road No.7, Dilsukhnagar, Hyderabad,
iv) Tadikonda Radha Krishna Murthy, S/o Sri T.Sambasiva Rao, aged about 55 years, Occ: Business, R/o. 24-131, Venkatapuram Colony, Lothukunta, Secunderabad.
v) Navula Ranga Krishna, S/o Sri N. Krishna Murthy Rao, aged about 41 years, Occ: Business, R/o 7-16-21/42, Sri Sriram Nagar, Giddalur, Prakasham District, A.P.

Sir,
Please take Summons that the above-named Plaintiff has instituted a civil suit against you and another for Declaration to declare the impugned Regd. AGPA dated **30-9-2008** bearing **document No.3737 of 2008** is null and void and Perpetual Injunction in respect of land bearing Sy.No.145 Adm. Ac.9-27 guntas situated at Himayath Nagar village, Moinabad Mandal, R.R.District. In the above suit you have arrayed as Defendant No.2 to 9. The above case is posted on **9-12-2024** for your appearance. Therefore make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned Court at **10.30 A.M. on 9-12-2024.** Otherwise the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
K. Sanjeeva Reddy, Advocate
COUNSEL FOR PLAINTIFF
H.No.7-2-320/P, Padma Sri Hills, Bandlaguda Jagir Village, Bandlaguda Jagir Muncipal Corporation, R.R.Dist. Ph: 98495 23948